ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
మంగళవారం | 11 నవంబరు , 2025 | పేజీలు : 06




ఖమ్మం బహిరంగ సభకు వేలాదిగా తరలుదాం

# పెట్టుబడిదారీ దేశాల్లో కమ్యూనిస్టుల వైపు ప్రజల మొగ్గు

### సిపిఐ ప్రచార జాతాను జయప్రదం చేయాలి
### ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం




**ప్రజాపక్షం/మునుగోడు:** పెట్టుబడిదారి దేశమైన అమెరికాలో కమ్యూనిస్టులు గెలవడం శుభసూచికమని రానున్న రోజులలో ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టుల ప్రాబల్యం మరింత పెరగనుందని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం అన్నారు. సోమవారం మునుగోడు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సిపిఐ100 వసంతాల ప్రయాణంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడిన చరిత్ర అని గుర్తు చేశారు. డిసెంబర్ 26న ఖమ్మం పట్టణంలో జరిగే భారీ బహిరంగ సభకు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. నవంబర్ 15నజోగులాంబ జిల్లా కేంద్రంలో ప్రారంభమవుతున్న సిపిఐ ప్రచార బస్సుజాతను జయప్రదం చేయాలని కోరారు.నల్లగొండ జిల్లా కు 17న డిండి చేరుకొని ఉమ్మడి నల్లగొండ జిల్లా మీదుగా ఖమ్మం జిల్లాలో కొనసాగుతుందని అన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా నష్టపోయిన వరి,పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. సిసిఐ అధికారులు పత్తి కొనుగోలులో రైతులను ఇబ్బందులకు గురి చేయరాదని కోరారు. నష్టపోయిన రైతులకు ఎకరాకి 50 వేల నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తీర్పారి వెంకటేశ్వర్లు,మండల కార్యదర్శి చాపల శ్రీనివాస్,జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి, బి.లాలు, గోస్కొండ లింగయ్య, మందుల పాండు,వనం వెంకన్న,బండమీది యాదయ్య, ఉప్పునూతల రమేష్,కాగితం వెంకన్న, మాధగోని సత్తమ్మ,దుబ్బ వెంకన్న, ఉప్పర బోయినసతీష్,బండారు శంకర్,కట్ట దశరథ,గోపగోని ఉదయ్,మోకాళ్ళ పరమేష్, ఎల్లయ్య, అశోక్,కృష్ణయ్య,కృష్ణ పాల్గొన్నారు.

# దొంగల ముఠా అరెస్టు

### రూ.5 లక్షల విలువైన బంగారం.. రూ.50వేల వెండి స్వాధీనం
### జిల్లా ఎస్‌పి కె నరసింహ వెల్లడి



**ప్రజాపక్షం/సూర్యాపేట** : రాత్రి ఆరుబయట నిద్రిస్తున్న వారే లక్ష్యంగా చేసుకొని గత కొన్ని రోజులుగా సూర్యాపేట, నల్లగొండ, జనగామ జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని మరికొన్ని జిల్లాలో బంగారు ఆభరణాలు దొంగతనం చేస్తున్న నలుగురు సభ్యుల దొంగల ముఠాను అర్వపల్లి మండల, జిల్లా సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీలలో పట్టుకున్నారు. వీరి నుండి రూ. 5 లక్షల విలువైన బంగారం, రూ.50వేల విలువైన వెండి, రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు సెల్‌ఫోన్లు సీజ్ చేశారు. దీనికి సంబంధించిన వివరాలను జిల్లా ఎస్‌పి కె నరసింహ సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. సోమవారం మధ్యాహ్నం సిసిఎస్, అర్వపల్లి పోలీసులు సంయుక్తంగా అర్వపల్లి మండల కేంద్రంలోని జంక్షన్‌లో తనిఖీలు నిర్వహిస్తుండగా రెండు ద్విచక్ర వాహనాలపై అనుమానాస్పదంగా ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులను ఆపి విచారించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారిగా వారిని గుర్తించి తనిఖీ చేశారు. వారి వద్ద రూ.5 లక్షల విలువైన బంగారం (4.25 తులాలు), రూ.50విలువైన వెండి లభ్యమైంది. దీంతో వారిని అదుపులోకి తీసుకొని వారి ప్రయాణిస్తున్న రెండు వాహనాలు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని విచారించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, పోలవరం మండలం, ఎదురులంక గ్రామానికి చెందిన ఓలేటి మహలక్షాల రావు అలియాస్ మహా, అదే రాష్ట్రంలోని వెస్ట్ గోదావరి జిల్లా, పెనుగొండ మండలం, చిన్నమల్ల గ్రామానికి చెందిన గద్దెద సురేంద్ర, అదే జిల్లాకు చెందిన తణుకు మండలం, వీరభద్రాపురం గ్రామానికి చెందిన అల్లేటి రాజేష్, వేదులూరు గ్రామానికి చెందిన వెంద్ర రాఘవేంద్రరావు లుగా చెప్పారు. గత నెలలో అర్వపల్లి, నాగారం, తుంగతుర్తి, శాలిగౌరారం పోలీస్ స్టేషన్ల పరిధిలో రాత్రిపూట దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నారు. గతంలో ఏ1 నిందితుడుగా ఉన్న ఓలేటి మహాలక్షాల రావు పై 37 కేసులు ఉన్నట్లు తెలిపారు. కాకినాడ జైలు నుండి ఇతను తప్పించుకొని తిరుగుతున్నాడు. ఏ2 నిందితుడైన గద్దెద సురేంద్రపై 16 కేసులు, ఏ3 నిందితుడు అల్లేటి రాజేష్, ఏ4 నిందితుడు వెంద్ర రాఘవేంద్రరావుపై 4 కేసు లు ఉన్నట్లు చెప్పారు. ఈ దొంగల ముఠాను పట్టుకోవడంలో చాకచక్యం ప్రదర్శించిన సిసిఎస్ పోలీసులతోపాటు అర్వపల్లి ఎస్ఐ సైదులును అభినందిస్తూ ఎస్‌పి రివార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి ప్రసన్న కుమార్, నాగారం సిఐ నాగేశ్వర్‌రావు, సిసిఎస్ ఎస్ఐ హరికృష్ణ పాల్గొన్నారు.




# నల్లగొండ జిల్లాలో సాఫీగా ఖరీఫ్ ధాన్యం సేకరణ

### రైతులకు రూ.160 కోట్ల చెల్లింపు

**ప్రజాపక్షం/నల్లగొండ:** ఇటీవల వర్షాలకు ధాన్యం సేకరణకు కొద్దిగా ఇబ్బంది కలిగినప్పటికీ జిల్లాలో ఖరీఫ్ ధాన్యం సేకరణ సాఫీగా కొనసాగుతున్నదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర పౌరసరఫరాలు ,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి మంత్రులు ధాన్యం పత్తి ,మొక్క జొన్న,సోయా తదితర పంటల సేకరణ పై జిల్లా కలెక్టర్లు,సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.జిల్లాలోని ధాన్యం సేకరణపై జిల్లా కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో ధాన్యం అమ్మిన రైతులకు ఇప్పటివరకు 160 కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందని, మరో 70 కోట్లు చెల్లించాల్సి ఉందని, ధాన్యం సేకరణ సవ్యంగా జరుగుతున్నదని,4600 మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని కూడా మిల్లర్లు కొనుగోలు చేశారని ఆమె వివరించారు.పత్తి కొనుగోలుకు సంబంధించి పత్తి తేమను పరిశీలించేందుకు 83 తేమ కొలిచే యంత్రాలు కావాలని,ఉమ్మడి జిల్లాకు సంబంధించిన ఎల్1 కేంద్రాలు నల్లగొండ లోనే ఉన్నందున వీటిని కొనుగోలు చేసేందుకు అనుమతి కావాలని కోరగా,ఇందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పందిస్తూ తక్షణమే అవసరమైన యంత్రాలను కొనుగోలు చేసేందుకు ఆదేశాలు ఇచ్చారు. జిల్లాలో పత్తి సేకరణలో భాగంగా 23 కొనుగోలు కేంద్రాలకు గాను,15 మిల్లులను ఇది వరకే ప్రారంభించడం జరిగిందని,అయితే ఎల్ 1కేంద్రాలలో 50 కొనుగోళ్లు జరిగితేనే ఎల్2 కేంద్రాలు ఓపెన్ చేసేందుకు అవకాశం ఉంటుందని,ఎల్ 1,ఎల్ 2 నిబంధనల విషయంపైఆలోచించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ,మార్కెటింగ్ ఏడి ఛాయదేవి ,జిల్లా సహకార అధికారి పత్యానాయక్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, డిఎస్ఓ వెంకటేష్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# చివరి గింజ వరకూ కొంటాం

### ధాన్యం కొనుగోలు వేగంగా పూర్తి చేయాలి : కలెక్టర్



**ప్రజాపక్షం/యాదాద్రి** : ధాన్యం కొనుగోలు వేగవంతంగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం భువనగిరి మండలం చీమలకొండూరు, చందుపట్ల ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ ఎన్ని ఎకరాలు వేశారు. కొనుగోలు కేంద్రంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రైతులు గ్రామంలోకి చెత్త ట్రాక్టర్లు రావడం లేదని తెలుపగానే వెంటనే జిల్లా పంచాయతీ అధికారికి ఫోన్ చేసి రేపటి నుండి గ్రామాలకు ట్రాక్టర్లు పంపాలని ఆదేశించారు. చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రంలో ఇప్పటి వరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని కేంద్రం నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ రోజు ఎన్ని ధాన్యం కుప్పలు కాంటా వేసి కొనుగోలు చేశారన్నారు. ధాన్యం తేమ శాతాన్ని జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.



## కార్తీక మాస వేడుకలు

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాస వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. కార్తీక మాసం సోమవారం సందర్భంగా శ్రీరామలింగేశ్వర స్వామి వారిని ఆలయ ప్రధాన అర్చకులు రెంటాల సతీష్ శర్మ వివిధ రకాల ఫలాలతో ధ్యాన ముద్ర ఈశ్వరుడి అలంకరణ గావించారు. ధ్యానముద్రలో ఉన్న ఈశ్వరుడిని భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకొని ఆనంద అనుభూతిని పొందారు. ఆలయ చైర్మన్ అనంతుల గణేష్, రామలింగయ్య, ధర్మకర్తలు అనంతుల శ్రీనివాస్, అనంతుల దుర్గాప్రసాద్, అనంతుల సూర్యనారాయణ పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత



**ప్రజాపక్షం/మునగాల:** ఎంబిబిఎస్‌లో స్టేట్ ర్యాంకు సాధించిన పేదింటి విద్యార్థిని సౌజన్యకు మండల పరిధిలోని ఆకుపాముల గ్రామానికి చెందిన కానిస్టేబుల్ రాజుల నరేష్‌యాదవ్ స్పందించి పదివేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్ చేతుల మీదుగా పదివేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి సౌజన్యకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు పొలంపల్లి సుధాకర్‌గౌడ్, పొలంపల్లి సతీష్, సురగాని పరుశురాం, నవీన్, నరేష్, సౌజన్య తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎబివిపి నూతన కార్యవర్గం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ఎబివిపి కొండమల్లేపల్లి శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఏబివిపి కొండమల్లేపల్లి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. కొండమల్లేపల్లి కార్యదర్శిగా పర్వతం దినేష్, జాయింట్ సెక్రటరీలుగా స్పందన, వైష్ణవి, మేఘన, కుమార్, గణేష్, హేమంత్, సాయిచరణ్, వైస్ ప్రెడిసెంట్‌లుగా శిరీష, నందిని, మురళి, లక్ష్మణ్, రాకేష్, రాఘవేంద్ర, సందీప్, నగర గర్ల్స్ కన్వీనర్లుగా సుష్మిత, అనుష్కా, నగర సోషల్‌మీడియా కన్వీనర్లుగా చరణ్, స్టూడెంట్ ఫస్ట్ డెవలప్‌మెంట్ కన్వీనర్‌గా మహేష్, ఆరీఫ్, స్టూడెంట్ ఫర్ సేవా కన్వీనర్‌గా రాకేష్, యశ్వంత్, నగర కార్యవర్గ సభ్యులుగా మానస, స్వప్న, లోహిత, అమ్ములు, అఖిల్, సందీప్ తదితరులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏబివిపి నల్గొండ విభాగ్ ప్రముఖ్ కత్తుల ప్రమోద్ కుమార్, హాస్టల్స్ కన్వీనర్ ఎలమల్ల గోపిచంద్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు నిబంధనలపై విద్యార్థులకు అవగాహన



**ప్రజాపక్షం/మునగాల:** ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు పాటిస్తూ రోడ్డు నియామవళి పాటించి జాగ్రత్తలు తీసుకుంటే ఎలాంటి ప్రమాదాలు సంభవించవని మునగాల ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఆకుపాముల గ్రామ శివారులో ఉన్న మాంటిస్సోరి పాఠశాలలో షీటీమ్స్ కళాబృందం వారు సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ షీటీమ్స్ వారు డ్రగ్స్, సైబర్ మోసాలపై, రోడ్డు ప్రమాదాల నివారణపై పటిష్టంగా పనిచేస్తున్నారని, విద్యార్థులు మానసిక స్థైర్యాన్ని సమస్యలను అధిగమించే ధైర్యాన్ని కలిగి ఉండాలని, ప్రతి విద్యార్థి ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎవరైన ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురిచేస్తే సూర్యాపేట షీటీం ఫోన్ 8712686056 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. అనంతరం పోలీస్ కళాబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాంటిస్సోరి పాఠశాల ప్రిన్సిపాల్ లీమారోస్, డైరెక్టర్ వెంకటేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ వీరన్న, కానిస్టేబుల్ మునీర్, కళాబృందం ఇన్‌ఛార్జి యల్లయ్య, సభ్యులు గోపయ్య, చారి, సత్యం, కృష్ణ, నాగార్జున, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి జనంబాటను విజయవంతం చేద్దాం

**ప్రజాపక్షం/దేవరకొండ;** తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జాగృతి జనం బాట పేరుతో తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల పర్యటన కొనసాగిస్తున్న విషయం ప్రజలందరికి విధితమే అందులో భాగంగా నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలోని నక్కలగండి ఎత్తిపోతల ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శిస్తున్నట్లు జాగృతి రాష్ట్ర కార్యదర్శి మన అశోక్ యాదవ్ తెలిపారు. ఈ ప్రాంతంలో ఉన్నటువంటి ముంపు బాధితులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. మంగళవారం ఉదయం చింతపల్లి సాయిబాబా దేవాలయంలో పూజా కార్యక్రమాన్ని ముగించుకొని 11 గంటలకు దేవరకొండ నియోజకవర్గంలో ముంపుకు గురైన నక్కలగండి తండా, మోత్యతండా, తేల్దేవరపల్లి, మర్లపాడు తండా గ్రామాలకు సంబంధించిన ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాన్ని ప్రాజెక్టు వద్ద నిర్వహించబోతున్నారు. ఈకార్యక్రమానికి నియోజకవర్గంలోని విద్యావంతులు, యువకులు, మేధావులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కల్వకుంట్ల కవిత పర్యటనను విజయవంతం చేయాలని స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ జాగృతి బంజారా విభాగం రాష్ట్ర అధ్యక్షులు కేతావత్ రవీందర్, రాష్ట్ర నాయకులు మల్లయ్య, విద్యార్థి నాయకులు అరుణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గోపనబోయిన వెంకటేశ్వర్లుకు ప్రథమ బహుమతి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** నల్లగొండ జిల్లా కేంద్రంలోని యుటిఎఫ్ భవనంలో జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి తెలంగాణ సాయుధ పోరాట పటిమ పాటల పోటీలలో హుజూర్‌నగర్‌కు చెందిన సీనియర్ రంగస్థలం కళాకారులు గోపనబోయిన వెంకటేశ్వర్లు ఆలపించిన గీతంకు ప్రథమ బహుమతి లభించింది. సోమవారం స్థానిక కనకదుర్గమ్మ తల్లి దేవాలయం నందు శ్రీఅన్నమయ్య భజన మండలి, స్పందన నాట్యకళామండలి ఆధ్వర్యంలో వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రముఖ రంగస్థలం కళాకారులు స్పందన నాట్యకళా మండలి అధ్యక్షులు కొట్టుబాబుధనలక్ష్మి దంపతులు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో వెంకటేశ్వర్లు ప్రథమ బహుమతి గెలుచుకోవడం హుజూర్‌నగర్ గడ్డ కళాకారుల అడ్డా అని



నిరూపించిన కళాకారునికి సన్మానం చేయడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో భజన మండలి వ్యవస్థాపక అధ్యక్షులు బాచిమంచి కొండయ్య, అనంతలక్ష్మి, గాయకులు చప్పిడి బిక్షం, కన్వీనర్ ఆకుల రాము తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/నూతనకల్ :** కల్లుగీత కార్మిక సంఘం 4వ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఈనెల 28న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరగబోయే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు బత్తుల జనార్థన్ గౌడ్ కోరారు. సోమవారం మహాసభల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పెదనెమిల గ్రామంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గీతకార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, వృత్తి ఫించన్లు రూ.4వేలకు పెంచి ఇవ్వాలని, ఎక్స్‌గ్రేషియా రూ.10లక్షలకు పెంచి ఇవ్వాలన్నారు. 569 జిఓ ప్రకారం ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని, ప్రతి సొసైటీ సభ్యులకి కాటమయ్య రక్షణ కిట్లు ఇవ్వాలనే తదితర డిమాండ్లతో జరగబోయే భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ల ఉప్పలయ్య, గుండగాని రమేష్, బాషినపెల్లి మల్లయ్య, గడ్డమీది వెంకటేశం, గుర్రం వెంకన్న, బాషినపెల్లి వెంకన్న, రమేష్, సాయిలు, వెంకన్న, అబ్బయ్య పాల్గొన్నారు.

## నూతన ఎంపిడిఒగా మధు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కొండమల్లేపల్లి మండల నూతన మండల పంచాయతీ అధికారిగా ఇటీవల గ్రూప్2 ఫలితాలలో అర్హత సాధించిన చింతపల్లి మధు సోమవారం ఎంపిడిఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇంచార్జ్ ఎంపిఓ గా పంచాయతీ కార్యదర్శి సరస్వతి విధులు నిర్వహించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపిఓను ఎంపిడివో స్వర్ణలత, పంచాయతీ కార్యదర్శులు శుభాకాంక్షలు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు జైహింద్, నగేష్, సరస్వతి, ధరణి తదితరులు పాల్గొన్నారు.





## శివుడి అనుగ్రహం అందరిపై ఉండాలి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని పాత ఊరులో గల శివాలయంలో కార్తీక మాసం సందర్భంగా సోమవారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ మెంబర్ నేనావత్ రాంబాబునాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పరమ శివుడి అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. చౌరస్తాలోని శివాలయంలో భక్తులు వేకువ జామునే తరలివచ్చి శివ లింగానికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. దుర్గానగర్ కాలనీ ఆంజనేయస్వామి దేవాలయంలో లింగాల రవీందర్‌రెడ్డి మయూరి దంపతులు స్వాములకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈకార్యక్రమంలో బోడ కుమార్ స్వామి, రమావత్ శివస్వామి, భూతరాజు ఆంజనేయులు స్వామి, నీల లక్ష్మయ్య, నీల విజయ్, పురోహితులు పాల గణపతి శర్మ, పాల సదాశివశర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల్లో కన్న అన్నదానం గొప్ప



**ప్రజాపక్షం/మునగాల:** అన్ని దానాల్లో కన్న అన్నదానం చాల గొప్పదని దేవాలయ కమిటి చైర్మన్ తడకమళ్ల శ్రీను గురుస్వామి అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ శివారులో ఉన్న శ్రీ హరహరసుత అయ్యప్ప స్వామి దేవాలయంలోని అన్నదాన సత్రంలో దేవాలయ కమిటి ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన వితరణ చేపట్టారు. ఇందులో భాగంగా మండల కేంద్రానికి చెందిన సిరికొండ సాయిబాబా విజయలక్ష్మి దంపతులు కూరగాయలు, శ్రీలక్ష్మి వేబ్రిడ్జి వారు 50 కేజీల బియ్యం, గొట్టెపర్తి సైదులు 25 కేజీల బియ్యం, మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన మోత్కూరి లక్ష్మాచారిశైలజ దంపతులు 25 కేజీల బియ్యంను విరాళంగా అందజేసినట్లు దేవాలయ కమిటి చైర్మన్ తడకమళ్ల శ్రీను గురుస్వామి లు తెలిపారు. ఇనుగుర్తి వీరచారి, గురుస్వాములు, అయ్యప్ప స్వామి మాలదారులు పాల్గొన్నారు.

## ధ్యానం ద్వారా ఏకాగ్రత

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** హార్ట్‌ఫుల్‌నెస్ ధ్యాన అభ్యాసం ద్వారా విద్యార్థులలో క్రమశిక్షణతోపాటు ఏకాగ్రత పెరిగి ఒత్తిడి తగ్గుతుందని హార్ట్‌ఫుల్‌నెస్ ట్రైనర్స్ తెలిపారు. సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ పెరుమాళ్ల యాదయ్య అధ్యక్షతన విద్యార్థులకు హార్ట్‌ఫుల్‌నెస్ ఆధ్వర్యంలో మానవ పరివర్తనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రైనర్స్ మాట్లాడుతూ మనలో ప్రతి ఒక్కరిని మన హృదయాలలోని కాంతి, ప్రేమతో అనుసంధానించే సరళమైన, సూక్ష్మమైన శక్తి ఉంటుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హార్ట్‌స్పాట్‌ల నెట్‌వర్క్, ఒక అద్భుతమైన యాప్ ద్వారా ప్రతిరోజు ఉచితంగా శిక్షణ అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సిలర్ బి వాసు, ట్రైనర్స్ కె మమత, పి ఉషశ్రీ, రాంరెడ్డి, రాంబాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.






## డ్రగ్స్ పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ కోదాడ :** మత్తు పదార్థాల వినియోగంతో కలుగు నష్టలను యువత, ప్రజలకు అవగాహన కలిగించాలనే లక్ష్యంతో బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నడుం బిగించడం అభినందనీయమని మండల విద్యాధికారి ఎం.డి సలీంషరీఫ్ అన్నారు. సోమవారం తన కార్యలయంలో బి.ఎస్.ఎఫ్.ఐ 60 రోజుల యాంటి డ్రగ్స్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. బి.ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర ఉపాధ్యాక్షులు కర్ల ప్రేమ్‌చంద్ మాట్లాడుతూ యువతను మత్తుకు బానిస కాకుండ ఉండాలనే ఆలోచనతో రాష్ట్ర వ్యాప్తంగా నో ఆల్కహాల్, నో సిగరేట్ అంటు అవగాహన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ నల్ల అఖిల్‌పటేల్, హేమంత్, అంచ శివ, చౌదరిలు పాల్గొన్నారు.

## గల్లంతైన డ్రైవర్ మృతదేహం లభ్యం



**ప్రజాపక్షం/గరిడేపల్లి :** మండలంలోని మర్రికుంట సమీపంలో ఉన్న సాగర్ ఎడమ ప్రధాన కాలువలో ఆదివారం గల్లంతైన లారీడ్రైవర్ ఈట శ్రీకాంత్ మృతదేహం సోమవారం లభ్యమైంది. మండలంలోని పొనుగోడు రిజర్వాయర్ గేట్ల వద్ద మృతదేహం లభ్యమైనట్టు గరిడేపల్లి ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపారు. మంచిర్యాల జిల్లా రాజీవ్‌నగర్‌కు చెందిన ఈట శ్రీకాంత్ ఆదివారం ప్రమాదవశాత్తు సాగర్ ఎడమకాలువలో గల్లంతైన విషయం తెలిసిందే. గరిడేపల్లి ఎస్ఐ చలికంటి నరేష్ ఆధ్వర్యంలో రెస్క్యూ టీంతో గాలింపు చర్యలు చేపట్టగా రిజర్వాయర్ గేట్ల సమీపంలో మృతదేహం లభ్యమైనట్లు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పచెప్పనున్నట్లు వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## తగ్గిన ఉష్ణోగ్రతలు

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** ఉమ్మడి జిల్లాలో ఉష్ణోగ్రతలు రోజుకింత పడిపోతున్నాయి. నవంబర్ మొదటివారం నుంచి టెంపరిచర్ తగ్గి చల్లదనం చలి పెరగడంతో గ్రామాల్లోని ప్రజలు,వృద్ధులు, చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చలి పెరగడంతో తుర్కపల్లి మండల కేంద్రంలో యువకులు చలి మంటలు వేసి చలి కాచుకున్నారు. నవంబర్ 11నుండి, 19 వరకు ప్రధానంగా 13 నుండి 17 నవంబర్ వరకు, 10 రోజుల పాటు చలి తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అలెర్ట్ చేసింది. ఫిబ్రవరి రెండో వారం వరకు చల్లటి గాలులు, చలి ఉంటుందని ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



## జాతీయ సమైక్యత శిబిరానికి వలంటీర్ల ఎంపిక

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్యతా శిబిరానికి వాలంటీర్ల ఎంపిక ఎంజియూలో బుధవారం నిర్వహించారు.భారత ప్రభుత్వ క్రీడలు యువజనుల సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో గుజరాత్ రాష్ట్రంలో నవంబర్ 22 నుండి 28 వరకు సర్దార్ పటేల్ యూనివర్సిటీ, వల్లభ విద్యానగర్,ఆనంద్ జిల్లాలో నిర్వహించే జాతీయ సమైక్యత శిబిరానికి 2025కు ఉమ్మడి జిల్లా నుంచి అర్హులైన వాలంటీర్లను సోమవారం ఎంపిక చేశారు. ప్రతిభ చూపిన వారికి భాషా పరిజ్ఞానం కమ్యూనికేషన్స్ స్కిల్స్ సాంస్కృతిక అంశాల్లో ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి మాట్లాడుతూ విద్యతోపాటు సామాజిక సేవ చేసేందుకు చక్కటి వేదిక అన్నారు. ఎంపికైన విద్యార్థులను యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫసర్ కాజా



అల్తాఫ్ హుస్సేన్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫసర్ అల్వాల రవి,డీన్ ప్రొఫసర్ కొప్పుల అంజిరెడ్డి అభినందించారు ఈ కార్యక్రమంలో పిఓలు అపర్ణ,ఆనంద్,స్రవంతి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎన్ఎస్ఎస్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ హరికిషన్ పాల్గొన్నారు.

## అధికారులూ మాకు "దారి" చూపరూ!



**ప్రజాపక్షం/హాలియా:** హాలియా మున్సిపాలిటీలోని 11వ వార్డులో గల జానారెడ్డి నగర్,రెడ్డి కాలనీ,రామ చంద్ర నగర్ ప్రాంతాలకు వెళ్లే దారి నడిచేందుకు పనికిరాకుండా తయారు కావడంతో ఈప్రాంతవాసులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు.11వ వార్డులోని నిర్మల స్కూల్ ప్రాంతంలో నామమాత్రంగా ఉన్న ఈదారి గత నాలుగు రోజుల క్రితం వరకు కురిసిన వర్షాలకు బురద మాయమై నడిచేందుకు పనికి రాకుండా తయారయింది. దీంతో ఈకాలనీవాసులు హాలియా పట్టణానికి రావాలంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.ఉదయం పూట బురద కనిపిస్తుంది కాబట్టి ఎలాగో తిప్పలు పడి నడుచుకుంటూ వెళ్తున్నారు.రాత్రివేళ ఈ దారి గుండా ఈకాలనీలకు వెళ్లాలంటే భయపడాల్సిన దుస్థితి ఏర్పడింది. అందు వలన అధికారులు ఈప్రాంత వాసుల ఇబ్బందులు ఆలకించి కనీసం దారిపై నడిచేందుకు వీలుగా దీనికి తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టారు స్పందించాల్సిన అవసరం ఉందని వారు కోరుతున్నారు.

## 13వ వార్డు ప్రగతి నగర్‌లో సెల్ టవర్ నిర్మాణాన్ని విరమించుకోవాలి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి పట్టణంలోనీ 13వ వార్డు ప్రగతి నగర్‌లో సెల్ టవర్ నిర్మాణాన్ని విరమించుకోవాలని కాలనీ వాసులు సోమవారం అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు సార్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నెల రోజుల క్రితం నిర్మాణ పనులు చేపడుతున్న క్రమంలో కాలనీవాసులు అడ్డుకొని నిర్మాణాన్ని ఆపివేశారు. అలాగే కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కి నిర్మాణాన్ని ఆపివేయాలని వినతి పత్రం ఇచ్చారు. అప్పుడు వారు సెల్ టవర్ పర్మిషన్ క్యాన్సిల్ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. మళ్లీ రెండు రోజుల క్రితం టవర్ పనులు కొనసాగిస్తుండగా కాలనీవాసులు అడ్డుకొని ఆపివేయడం ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్‌కి టవర్ అనుమతులు రద్దు చేయాలని పనులు నిలిపివేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రచ్చ శ్రీనివాస్ రెడ్డి, గుర్రాల శ్రీనివాస్, జనగాం నరసింహా చారి, చేన్న గౌరీ శంకర్, బట్టుపల్లి అనురాధ, మాయ కృష్ణ, బందు ఎల్లయ్య, శ్రీకాంత్, వనం రాజు, కల్లూరి నాగమణి, హీరే కార్ రాజేశ్వర్, ఎంపాల పాపిరెడ్డి, ప్రకాష్, నీలం రమేష్, నీలం దారాత్, అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## టి-సెట్ నెట్‌వర్క్, జిహెచ్‌ఎంఏ మండల స్థాయి ప్రతిభా పోటీలు



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** టిసెట్ నెట్‌వర్క్, జిహెచ్ ఎంఏ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ప్రతిభా పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు మండల విద్యాధికారి ఎన్ రవి ప్రశంసా పత్రాలను అందజేశారు. క్విజ్ పోటీలలో లింగాల జి.ప.ఉ.పా.కు చెందిన జి రుచిత ప్రథమ స్థానం, ద్వితీయ స్థానంలో అదే పాఠశాలకు చెందిన జి కార్తీక, తృతీయ స్థానంలో పెన్‌పహాడ్ జి.ప.ఉ.పా.కు చెందిన ఎమ్ శ్వేత స్థానాలలో నిలిచారు. వక్తృత్వ పోటీలలో పెన్‌పహాడ్ జి.ప.ఉ.పా.కు చెందిన ఎస్‌కె సన, అదే పాఠశాలకు చెందిన ఏ లోహిత ద్వితీయ స్థానం, తృతీయ స్థానంలో సిహెచ్ కార్తీక్, వ్యాసరచన పోటీలలో పెన్‌పహాడ్ జి.ప.ఉ.పా.కు చెందిన ఎం అను, ద్వితీయ స్థానంలో లింగాల జి.ప.ఉ.పా.కు చెందిన జి. రుచిత, తృతీయ స్థానంలో పెన్‌పహాడ్ జి.ప.ఉ.పా.కు చెందిన కె అఖిల సాధించారు. లింగాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జమాల్ షరీఫ్, ఉపాధ్యాయులు యస్ ఉపేంద్ర, శివ

## పరిమితికి మించి ప్రయాణికుల రవాణా ప్రమాదకరం

**ప్రజాపక్షం/సూర్యాపేట :** పరిమితికి మించి ప్రయాణికుల రవాణా ప్రమాదకరమని జిల్లా ఎస్‌పి కె నరసింహ అన్నారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో నిత్యం వాహనాల తనిఖీలను నిర్వహించి రోడ్డు భద్రత నియమ నిబంధనలు, ప్రయాణ సమయంలో తీసుకోవల్సిన జాగ్రత్తలపై వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రయాణికులను చెరవేసే వాహనాలలో పరిమితికి మించి ఎక్కించుకోవద్దన్నారు. నిబంధనలను బేఖాతరు చేస్తూ ప్రయాణికులను రవాణా చేస్తే ఆ వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేస్తామన్నారు. గూడ్స్ వాహనాలలో కూలీలను పరిమితికి మించి తరలిస్తున్న 70 వాహనాలను గత వారం రోజులలో గుర్తించి జరిమానా విధించామని చెప్పారు. కేసులు నమోదైతే వాహనాలను సీజ్ కూడా చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ రవాణా నియమావళిని పాటిస్తూ సురక్షిత రవాణా కోసం పరిమితికి లోబడి వాహనాలలో ప్రయాణించాలని కోరారు.

## జగదీశ్వర్‌రెడ్డికి ఘన స్వాగతం



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** పట్టణ సమీపంలోని వివేరా హోటల్‌లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల జగదీశ్ రెడ్డి మిర్యాలగూడలో రైస్ మిల్ ప్రారంభత్సవ కార్యక్రమంకు వెళుతుండగా మార్గ మధ్యలోమాజీ ఎంపీటీసీ ల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి ఆహ్వాన మేరకు స్థానిక వివేరా హోటల్ లో ఆగి తేనేటి విందు స్వీకరించి వెళ్లారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి దూదిమెట్లసత్తయ్యయాదవ్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెర్రిపోతుల భరత్ నాయకులు పుల్లెమ్లా అచ్చాలు,ప్రజ్ఞాపూరం సత్యనారాయణ, వేముల సత్తయ్య,రాంరెడ్డి ,ఇడుకుల సంపత్ ప్రజా ప్రతినిధులు,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నేడు కవిత జనం బాట

**ప్రజాపక్షం/దేవరకొండ;** తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు,ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత మంగళవారం దేవరకొండ నియోజవకర్గంలో జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా పర్యటించనున్నారు. మంగళవారం ఉదయం చింతపల్లి సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం దేవరకొండ మండలం కొమ్మపల్లిలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాలను పరిశీలించనున్నారు. అనంతరం చందంపేట మండలంలోని నక్కలగండి ప్రాజెక్ట్‌ను సందర్శించి, ముంపుకు గురైన రైతులతో మాట్లాడనున్నారు.

### నేడు తెలంగాణ జాగృతి కవిత రాక

**ప్రజాపక్షం/ తిరుమలగిరి సాగర్ :** నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ మండలంలోని మంగళవారం అనగా11 మంగళవారం నాడు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్నం 3 గంటల సమయంలో సుంకుశాల రిటైనింగ్ హాల్ సందర్శన,4 గంటలకు నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను పరిశీలించి ముగించుకొని తిరిగి సాయంత్రం 6 గంటల ప్రాంతంలో మిర్యాలగూడకు బయలుదేరుతారు.

## మూడు సంవత్సరాల పిల్లలను అంగన్‌వాడీకి పంపించాలి

**ప్రజాపక్షం/వేములపల్లి:** మండలంలోని ఎన్ఎస్‌పి క్యాంపు ,తిమ్మారెడ్డి గూడెం గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా సిడిపివో చంద్రకళ ఐకెపి సంఘం తల్లులు గర్భిణీస్త్రీలతో మాట్లాడారు, మూడు సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాల వరకు గల బాలబాలికలను అంగన్వాడి కేంద్రానికి పంపించాలన్నారు,బాల్య వివాహాలు జరిగిన శిశువిక్రయాలు జరిగిన చట్ట రీత్యా నేరమని అందుకు శిక్ష అర్హులు అవుతారని అన్నారు, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పరిమి రజిని అంగన్వాడీ టీచర్స్ శోభారాణి నిర్మల చిన్నపిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# నేలకొరిగిన సాహితీ శిఖరం



## అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించిన కలెక్టర్

**ప్రజాపక్షం/యాదాద్రి** : జయ జయహే తెలంగాణ గేయ రచయిత అందెశ్రీ మరణం పట్ల ఆయన ఆత్మకు శాంతి కలగాలని జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, డిఆర్ఓ జయమ్మ, జిల్లా అధికారులు, ఉద్యోగులు మౌనం పాటించారు.

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** తెలంగాణ రాష్ట్ర గీతకర్త, లోక కవి అందెశ్రీ ఆకస్మిక మరణం పట్ల సుధా బ్యాంక్ పాలకవర్గం సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దీనికి సూర్యాపేట పట్టణానికి చెందిన కవులు, అందెశ్రీ స్నేహితులు ఇందులో పాల్గొని అతనితో ఉన్న అనుబంధాన్ని నెమరవేసుకున్నారు. ప్రముఖ సాహితీవేత్త, సుధాబ్యాంక్ ఎండి పెద్దిరెడ్డి గణేష్ మాట్లాడుతూ గత మాసంలోనే సూర్యాపేటకు వచ్చి వెళ్ళిన ఆయన తిరిగి మరోమారు వస్తానని హామీ ఇచ్చి నిలబెట్టుకోకుండానే కానరాని లోకాలకు వెళ్ళారని అన్నారు. అందెశ్రీ లాంటి ప్రజాకవి నూటికో, కోటికో ఆయా కాలాల్లో పుడతారని మన కాలంలో పుట్టిన మహాకవి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుధా బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్, వైస్ చైర్మన్ కక్కిరేణి చంద్రశేఖర్, డైరెక్టర్లు తోట శ్యాం, పటేల్ నర్సింహారెడ్డి, ఏపూరి శ్రవణ్ కుమార్, అప్పం శ్రీనివాస్, డాక్టర్ మీలా సందీప్, కవులు శీలా అవిలెను, వీరాచారి, మనం వికాస్ వేదిక సభ్యులు గెల్లి అంజన్‌ప్రసాద్, చిట్టిపాక వీరయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ కోదాడ :** సహజ కవి డా॥ అందెశ్రీ మృతి సహజ రచనా లోకానికి తీరని లోటని తెర సాంస్కృతిక మండల ఉపాధ్యాక్షులు జూలూరు వీరభద్రం అన్నారు. అందేశ్రీ మృతితో కోదాడ పట్టణానికి ఉన్న సంబంధాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. తమ సంస్థ 2004 ఉత్సవాలకు హాజరై తన పాట, మాటలతో సభికులను ఉత్తేజపరచిన సంఘటనలు మరువలేమని వారి తమ సంస్థ తరపున ప్రగాఢ సంతపాన్ని తెలిపారు. వీరితో పాటు అధ్యక్షులు వేముల వెంకటేశ్వర్లు, ఎంవీఎస్ శాస్త్రీ, నారపరాజు సుగుణాకర్, ఎస్‌కె మీరా, జీ.వి రాజు సంతాపం తెలిపారు.

**ప్రజాపక్షం/గుండాల;** అందెశ్రీ మృతి పట్ల (పెండెం ఫౌండేషన్ అమ్మయాది) చైర్మన్ పెండెం సత్యనారాయణ లక్ష్మీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో అందెశ్రీ రాసిన జయజయహే తెలంగాణ గీతం రాష్ట్ర ఏర్పాటులో సబ్బండ వర్గాలను ఒక్కతాటిమీదకు తీసుకొచ్చి ప్రజల్లో స్ఫూర్తిని నింపిందని ఆయన మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మండల పరిధిలోని బ్రహ్మణపల్లి గ్రామంలోని బస్టాండ్ వద్ద అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ముత్యం, సుధాకర్, మహేశ్వరి, బసవ, లింగం, శ్రీను, పరశురాములు, రాము, రేవతి, బాలహంస, నర్సయ్య, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/ కోదాడ : పట్టణ పరిధి కౌసర్‌నగర్‌లోని ఎంఎస్ కళాశాలలో సోమవారం ప్రజాచైతన్య వేదిక అధ్వర్యంలో ప్రముఖ కవి,రచయిత, గాయకుడు డా॥ అందెశ్రీకి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వేదిక కన్వీనర్ రాయపూడి వెంకటేశ్వరావు (చిన్ని) మాట్లాడుతూ ప్రజల పక్షాన పల్లవించిన వాగ్గేయకారుడు అందెశ్రీ మరణం అత్యంత భాధాకరమని, ప్రజా ఉధ్యమాలకు నష్టదాయకమన్నారు. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించి మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉధ్యమంలో తెలంగాణ గోసను, జరుగుతున్న అన్యాయాలను పదునైన పాటలతో తెలంగాణ ప్రజలను జాగృతం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్ విద్యాసంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, సీ.ఈ.ఓ ఎస్.ఎస్ రావు, ప్రసాద్, ఉదయగిరి, తదితరులు పాల్గొన్నారు.










**ప్రజాపక్షం/మోతె :** త్యాగాల స్వప్నం నేలరాలిందని తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీమ్ లీడర్ లక్ష్మ ణ్ పల్లెల అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రజా తెలంగాణ లక్ష్యంగా అందెశ్రీ రాసిన పాటలు ఆయన మాట్లాడిన మాటలు అట్టడుగున ఉన్న పేద ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే తన మాట పాటను తూటగా చేసిన మహానుభావుడు అందెశ్రీ అని తెలిపారు. నిరంతరం ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తెచ్చిన గొప్ప మానవతావాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెల రామ్, మాగి శంకర్, గంట బిక్షపతి, గడ్డం ఉదయ్, పాక ఉపేందర్, కుందమళ్ళ నాగలక్ష్మి , గజ్జి మంజుల రాధ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : జయ జయహే తెలంగాణ తెలంగాణ రాష్ట్ర గీతం రచయిత అందెశ్రీ మరణం తెలంగాణ కు తీరని లోటని డా.పరంగీ రవి కుమార్ అన్నారు.సోమవారం పట్టణంలోని ఎన్‌జి కళాశాలలో అందెశ్రీ చిత్ర పటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళర్పించారు.ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ తెలంగాణకు అందెశ్రీ చేసిన సేవలను కొనియాడారు.అందెశ్రీ వ్రాసిన జయ జయహే తెలంగాణ ను రాష్ట్ర ప్రభుత్వ గీతంగా స్వీకరించడం అందెశ్రీ తెలంగాణ అభిమానాన్ని,సాహిత్య కాంక్షను తెలియజేస్తున్నది అన్నారు. ఈ కార్యక్రమంలో బోధన,బోధనేతర సిబ్బంది,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



## నూతన ఎంపిబగా సైదా అర్జుమన్ భాను

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల పరిషత్ కార్యాలయంలో నూతన ఎంపీఓగా బాధ్యతలు స్వీకరించిన సైదా అర్జుమన్ భాను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మరియు పంచాయతీ కార్యదర్శులు సహకారంతో పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి, వివిధ గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# ఆయిల్ పామ్ సాగు లాభదాయకం : కలెక్టర్

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఆయిల్ పామ్ సాగు లాభదాయకమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఖమ్మం జిల్లా ఉద్యానవన, సహకార శాఖ , తెలంగాణ ఆయిల్ ఫెడ్, గోద్రెజ్ అగ్రోవెట్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం సహకార సంఘాల డైరెక్టర్లతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆధునీకరణ, మారుతున్న సాంకేతికతను దృష్టిలో పెట్టుకుని వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చే అవగాహన రైతులకు కల్పించాలన్నారు. రైతులు వరి, వరి నుండి పత్తి, మిర్చి, కూరగాయలు సాగు చేస్తున్నట్లు, ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాలు, కోతులు, చీడ పీడల సమస్యలతో నష్టాల పాలవుతున్నారన్నారు. వైవిధ్య పంటల వైపు రైతులు మరలడానికి రైతులు చాలా ఆలోచన చేస్తారన్నారు. నష్టం ఎట్టి పరిస్థితుల్లో సంభవించడానికి ఆస్కారం లేని పంట ఆయిల్ పామ్ అని కలెక్టర్ తెలిపారు.రైతులకు ఆయిల్ పామ్ సాగు అధిక లాభాలను కలిగిస్తుందన్నారు. ఆయిల్ పామ్ దిగుబడి ఎక్కువగా వస్తుందని మార్కెట్లో డిమాండ్ ఉండి మంచి రేటు వస్తుందని సమస్యలు తక్కువగా ఉంటాయని లేబర్ ఖర్చు తక్కువ అన్నారు. ఒక్కసారి పంట వేస్తే 30 ఏళ్ల పాటు కల్పతరువులా దిగుబడి ఇస్తుందన్నారు. దేశంలో 90 లక్షల మెట్రిక్ టన్నుల పైచిలుకు ఆయిల్ పామ్ అవశ్యకత ఉంటే ప్రస్తుతం రెండు నుంచి మూడు లక్షల మెట్రిక్ టన్నుల సాగు మాత్రమే జరుగుతుందన్నారు. ఇతర దేశాల నుంచి ఆయిల్ పామ్ దిగుమతికి యేటా రూ. 70వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాను రాను ఆయిల్ వినియోగం రోజు రోజుకు పెరుగుతుందని డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ సాగు మంచి ఆదాయాన్ని ఇస్తుందన్నారు. ఆయిల్ పామ్ సాగుకు వైరా నియోజక వర్గంలో చాలా మంది రైతులు ముందుకు వస్తున్నారని తెలిపారు. సత్తుపల్లి, పాలేరు నియోజక వర్గాల్లో కొంత వెనకబడి ఉందన్నారు. వరి నుండి ఆయిల్ పామ్ సాగుకు వెళ్లేవిధంగా రైతులను చైతన్యపర్చాలన్నారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు ఎకరాకు రూ. 50వేల సబ్సిడీ ఇస్తుందని డ్రిప్ , ఏడాది పాటు నిర్వహణకు సహకరిస్తుందని కలెక్టర్ తెలిపారు. దిగుబడి నాల్గవ సంవత్సరం నుంచి వస్తుందని అప్పటి వరకు అంతర పంటల ద్వారా ఆదాయం పొందవచ్చునని తెలిపారు. జిల్లాకు ఈ సంవత్సరం 14,500 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని ప్రభుత్వం ఇచ్చిందని ఇప్పటి వరకు 7వేలు పైచిలుకు లక్ష్యం సాధించినట్లు తెలిపారు. ప్రతి సహకార సంఘం డైరెక్టర్ 100 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, డిసిఓ గంగాధర్, సహకార సంఘాల డైరెక్టర్లు, ఉద్యాన, సహకార శాఖాధికారులు, తెలంగాణ ఆయిల్ ఫెడ్, గోద్రెజ్ అగ్రోవెట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల సమస్యల పరిష్కారానికి జేఏసి కృషి

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి జేఏసి ఆధ్వర్యంలో కృషి చేస్తామని జేఏసి చైర్మన్ పిట్టల మల్లయ్య తెలిపారు. సోమవారం జేఏసి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిసి గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. గ్రామ పంచాయతీలలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, సిబ్బంది వేతనాలు, మల్టీ పర్పస్ విధానం రద్దు, కరోనా సమయంలో రూ. 10వేలు రాని వారికి అందించాలని, గ్రామ పంచాయతీ సిబ్బంది చనిపోయినచో రూ. 10 లక్షలు ఇన్సూరెన్స్ ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని జేఏసి నాయకులు కలెక్టర్‌ను కోరారు. స్పందించిన కలెక్టర్ ఇట్టి విషయాలను పంచాయతీరాజ్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేదుకు కృషి చేస్తామన్నారు. అనంతరం జరిగిన జిల్లా జేఏసి కమిటీ సమావేశంలో జేఏసి చైర్మన్ పిట్టల మల్లయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించే వరకు జేఏసి కమిటీ కొనసాగుతుందని తెలిపారు. పంచాయతీ సిబ్బంది సమస్యలు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కమిటీ కృషి చేస్తుందన్నారు. కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరూ సమస్యలపై పోరాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మేకల మల్లికార్జున్, వైస్ ఛైర్మన్ కొప్పుల నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శులు జాలా రామయ్య, బొగ్గుల కృష్ణారెడ్డి, నాగేశ్వరరావు, కంపాటి మహేష్, ప్రచార కార్యదర్శి జిడుగు నాగేశ్వరరావు, నాయకులు జి. రాందాస్, బి. మంగీలాల్, రమేష్, వెంకటకృష్ణ, అనుముల మహేందర్, నెల్లూరు ప్రదీప్, డి. శ్రీనివాసరెడ్డి, ఎం. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# వైరా మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య కార్మికుల పట్ల నిర్లక్ష్యం తగదు



ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీలో శానిటైజర్ వర్కర్లుగా పనిచేస్తున్న వారికి నెలలు గడుస్తున్నా ఇంతవరకు జీతాలు చేయకుండా కార్మికుల జీతాల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న మున్సిపాల్ మేనేజర్ సుధాకర్ రావు, వైరా మున్సిపాలిటీలో మున్సిపాలిటీ అధికారులు మొత్తం మున్సిపాలిటీ శానిటైజర్ వర్కర్లకి జీతాల మీద సీతకాలు చేసిన సుధాకర్ మాత్రం సంతకాలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తూ ఆ జీతాలు వస్తే ఏంటి నిదానంగా చేస్తాం అంత తొందరేముది అంటూ నిర్లక్ష్య సమాధానం కార్మికులకు అడిగితే చెబుతున్నారు. అలాగే మిమ్మల్ని ఎవరు అడగమంటున్నారు. నాకు తెలుసు అంటూ ఒక నియంతలాగా ప్రవర్తిస్తున్నారు. కార్మికులు ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు చెత్తాచెదారాలు ఎత్తివేసి కడుపు మార్చుకొని పనిచేస్తున్న కాని నెల నెల జీతాలు ఇవ్వడంలో మేనేజర్ నిర్లక్ష్యం చూపుతూ జీతాలు చేయకుండా సంతకాలు పెట్టకుండా వెళ్లడం తనకే చెల్లుబాటు మున్సిపాలిటీ కమీషనర్ మిగతా అధికారులు మొత్తం జీతాల చెక్కులు మీద సంతకాలు చేసి పది రోజులు అవుతున్న ఒక్క మేనేజర్ సతకం కోసం పది రోజుల నుండి ఎదురుచూడాల్సి వస్తుంది. ఇంతవరకు సంతకాలు చేయకుండా ఏదో కుంటి సాకులు చెబుతున్నాడు. ఇలాంటి వారిపై అధికారులు చర్యలు తీసుకొని కార్మికులకు జీతాలు వెంటనే వేయించాలని సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు అన్నారు.

**నెలలు గడుస్తున్నా జీతాలు ఇవ్వని వైనం**

# సెమీ క్రిస్మస్ సంబరాలను జయప్రదం చేయండి



ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరు మున్సిపాలిటీ లోని లక్కినేని వారి ఆవరణలో నిర్వహించనున్న సెమీ ఐక్య క్రిస్మస్ వేడుకలు విజయవంతం చేయాలని ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవరెండ్ పిఎన్ఆర్ క్రైస్తవులకు, క్రైస్తవేతరులకు పిలుపునిచ్చారు. సోమవారం మండల పాస్టర్స్ సమావేశం టిజిఎం వర్షిప్ కేంద్రం నందు ఏర్పాటుచేసిన శమీ ఆదిత్య క్రిస్మస్ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని వినోద్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని క్రీస్తు జన్మ రహస్యాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, ఆయన లోక రక్షకుడు అని ప్రేమ, శాంతి, సమాధానం అవశ్యకతను తెలుసుకోవాలని ప్రతి ఒక్కరిని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు నిర్మల్ కుమార్, దాసరి డేవిడ్, రాజ్ కెనాడి, రాజు దయాకర్, జాన్ పరంజ్యోతి, సంజీవరావు, జీవన్ కుమార్, పిడిదాస్, రాజశేఖర్ లూకా, మోజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



ప్రజాపక్షం/వైరా: వైరా మండలం గరికపాడు, దాచాపురం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వైరా డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మట్టూరి కోటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు పూర్తిగా ఆరబెట్టిన ధాన్యాన్ని మిల్లులకు పంపాల్సిందిగా రైతులకు తెలియజేశారు. గన్నీ సంచులు అందుబాటులో ఉంచుకోవాలని సొసైటీ వారికి చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మంజుఖాన్, వ్యవసాయ విస్తరణ అధికారి సైదులు, సొసైటీ సీఈవో అంజయ్య, సొసైటీ డైరెక్టర్లు, అదేవిధంగా సిబ్బంది, రైతులు పాల్గొనడం జరిగింది. విత్తన మొక్కజొన్న మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గరికపాడు, లింగన్నపాలెం గ్రామంలో విత్తన మొక్కజొన్న వేసే రైతులకు అగ్రిమెంటు లేకుండా కంపెనీ వారు ఇచ్చే మొక్కజొన్నని వేయకూడదని సూచించడం జరిగింది. అగ్రిమెంటు ఉంటేనే మొక్కజొన్న వేసేలా రైతులకు తెలియజేశారు. రైతులకు నష్టం రాకుండా అగ్రిమెంటు తీసుకొని విత్తన మొక్కజొన్న వేసుకోవాలని ఆత్మ కమిటీ చైర్మన్, మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు.

# అందెశ్రీ మృతిపట్ల వికాస వేదిక సంతాపం



ప్రజాపక్షం/ ఖమ్మం : సమాజహితం, ప్రజా చైతన్యమే లక్ష్యంగా కలాన్ని, గళాన్ని ఝళిపించిన ప్రజాకవి అందెశ్రీ మృతిపట్ల వికాస వేదిక సాహిత్య సంస్థ తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది. అందెశ్రీ మృతితో తెలుగు సాహిత్య రంగం ఒక అభ్యుదయ కవిని కోల్పోయిందన్నారు. సంతాపం తెలియజేసిన వారిలో వికాస వేదిక సాహిత్య సంస్థ రాష్ట్ర అధ్యక్షులు సాధనాల వెంకటస్వామినాయుడు, ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గాజుల భారతి, తిరునగరి శ్రీనివాస్, సంస్థ బాధ్యులు బుక్క సత్యనారాయణ, కాంతేశ్వరరావు, నర్సింహాచారి తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



ప్రజాపక్షం/ ముదిగొండ: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ముదిగొండ మండల పరిధిలోని వల్లభి, బాణాపురం మధ్య జరిగింది. ఎన్‌టిఆర్ కృష్ణా జిల్లా జగ్గయ్యపేట మండలం గండ్రాయికి చెందిన రాయల కుమార్ (35) మోటార్ సైకిల్ మీద ప్రయాణిస్తున్న సమయంలో అదుపుతప్పి కిందపడడంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య, రెండేళ్ల కుమార్తె ఉన్నారు.

# అదుపుతప్పి బైక్ పల్టీ.. వ్యక్తికి తీవ్ర గాయాలు



ప్రజాపక్షం/వైరా: బైక్ అదుపుతప్పి తీవ్ర గాయాలైన సంఘటన వైరా మున్సిపాలిటీ పరిధిలోని గండగలపాడు గ్రామ సమీపంలో ఉన్న సాయిబాబా గుడి వద్ద ప్రమాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే బైక్‌పై వ్యక్తి పూనే నుంచి ఒరిస్సా రాష్ట్రంలో తన స్వగ్రామానికి సోరబ్ మహంతి(22) అనే వ్యక్తి ప్రయణిస్తుండగా వైరా సమీపంలో సాయిబాబా గుడి వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఉన్న గుంటలో పడటంతో బైక్‌పై ప్రయాణిస్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో తనతో పాటు ఉన్న మరో బైక్‌పై ప్రయాణిస్తున్న వ్యక్తి, స్థానికులతో కలిసి స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స చేసి అనంతరం మెరుగైన చికిత్స కోసం 108 ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఎంబిబిఎస్ సీటు సాధించిన జశ్విన్‌కు సన్మానం



ప్రజాపక్షం/వైరా: వైరా శాంతినగర్‌కు చెందిన ఆదూరి ప్రేమ్ కుమార్ తనయుడు జశ్విన్‌కు వికారాబాద్‌లోని మహవీర్ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించినందుకు గాను జైభీమ్ వారియర్స్ కమిటీ సభ్యులు అందరు కలిసి సన్మానించారు. జీవనతోనే కమిటీ సభ్యులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుండి వచ్చిన జీవనకు ఎంబిబిఎస్ సీటు సాధించడం ఎంతో సంతోషమని సభ్యులు తెలియజేశారు. నిరుపేదలకు ఉచితంగా సేవ చేయాలని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అర్జున్, మాజీ వార్డు సభ్యులు మోదుగు లక్ష్మయ్య, పమ్మి దాసు, కుక్కల నాగభూషణం, కరిశ రమేష్, చలపతి, వినోద్‌కుమార్, నర్సింహారావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

